# भारतीय जीवन बीमा निगम

# LIFE INSURANCE CORPORATION OF INDIA

## प्रधान मंत्री जन धन योजना

## के तहत जन-धन खाताधारकों

## के लिये रु.30,000/- के

## जीवन बीमा सुरक्षा के

## दावा निपटारा हेतु प्रक्रिया - परिशिष्ट

## PRADHAN MANTRI JAN DHAN YOJANA (PMJDY)

### ADDENDUM - PROCEDURE FOR CLAIM SETTLEMENT UNDER LIFE INSURANCE COVER OF Rs.30,000/- FOR PMJDY ACCOUNT HOLDER

ప్రధాన మంత్రి జన ధన యోజన ద్వారా జీవిత భీమా (పి.ఎం.జె.డి.వై.)- సవరణలు

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగానికి చెందిన 20.04.2015 తేదీ ఉన్న ఉత్తరం, సూచిక: ఎఫ్.సం. I-13016/01/2014-సాధనం I, ప్రకారం ప్రధాన మంత్రి జన ధన యోజన (పి.ఎం.జె.డి.వై.) యొక్క జీవిత భీమాకు సంబంధించిన వాస్తవ నిబంధనలు మరియు షరతులలో కొన్ని ఆమోదించడ్డాయి/సవరించబడ్డాయి, సవరంచబడిన నిబంధనలు మరియు షరతులు దిగువ ఉన్నాయి:

1. పి.ఎం.జె.డి.వై యొక్క మార్గదర్శకాలు మరియు ఫీచర్ల ప్రకారం, అనర్హమైన వర్గాల పేరా కింది ఒక వర్గం, "అలాకాకుంటే, అర్హులైన ఖాతాదారులు బ్యాంక్‌లో ఇదే ఖాతాతో ఏదైనా ఇతర స్కీమ్ నుండి జీవిత భీమాను పొందుతున్నట్లయితే, ఏదైనా ఒక దానిని ఎంచుకుని, ఆ ఒక్క దాని నుండి మాత్రమే ప్రయోజనం పొందాలి" అని పేర్కొనబడింది.

   **సవరణలు:- పి.ఎం.జె.డి.వై. స్కీమ్ ప్రకారం సభ్యులకు భీమా ప్రయోజనాన్ని తిరస్కరించకూడదని నిర్ణయించబడింది; అదే బ్యాంక్ ఖాతాతో లింక్ చేయబడిన ఏదైనా ఇతర భీమా ప్రయోజనం కోసం భీమా ప్రీమియంను పూర్తిగా లేదా పాక్షికంగా సభ్యుడు స్వయంగా చెల్లించిన సందర్భంలో.**

2. పి.ఎం.జె.డి.వై. యొక్క ఖాతాను సంయుక్తంగా కలిగి ఉన్నప్పుడు, రూ. 30,000/– ప్రమాద భీమా అనేది ప్రాథమిక ఖాతాదారుకి వర్తించకుంటే, అర్హత షరతులకు తగ్గట్లు ఉన్న ద్వితీయ ఖాతాదారుకి రూ. 30,000/– ప్రమాద భీమా వర్తిస్తుందా?

   **సవరణలు:- పి.ఎం.జె.డి.వై. యొక్క ఖాతాను సంయుక్తంగా కలిగి ఉన్నప్పుడు, రూ. 30,000/– ప్రమాద భీమా అనేది ప్రాథమిక ఖాతాదారుకి వర్తించకుంటే, అర్హత షరతులకు తగ్గట్లు ఉన్న ద్వితీయ ఖాతాదారుకి రూ. 30,000/– ప్రమాద భీమాని అందించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.**

3. స్కీమ్ పొడిగింపు : ముందుగా 15.08.2014 నుండి 26.01.2015 వ్యవధి కొరకు స్కీమ్‌ను అందుబాటులో ఉంచడం కోసం నిర్ణయించబడింది

   **సవరణలు:- స్కీమ్‌ను 31.01.2015 వరకు పొడిగించాలని నిర్ణయించడం జరిగింది.**

4. ఖాతాను తెరుస్తున్న సమయంలో (15 ఆగస్టు, 2014 నుండి 25 జనవరి, 2015 మధ్య తెరిచిన ఖాతాలు) ఖాతాదారు వయస్సు 18 సంవత్సరాల కంటే తక్కువగా ఉండి, తదనంతరం (16 ఆగస్టు 2014 నుండి 26 జనవరి 2015 మధ్యలో)" 18 సంవత్సరాల వయస్సును చేరుకుని ఉండవచ్చు. ఖాతాదారు వయస్సు 26.01.2015 కంటే ముందు 18 సంవత్సరాలకు చేరుకుంటే, ప్రధాన మంత్రి జన ధన యోజన (పి.ఎం.జె.డి.వై.) ప్రకారం జీవిత భీమా ప్రయోజనాన్ని అందించాలా లేదా.

   **సవరణలు: - 15 ఆగస్టు 2014 నుండి 26 జనవరి 2015 మధ్యలో కనుక అయుక్త వయస్కులు ఖాతాను తెరిచినట్లయితే, 15.08.2014 నుండి 26.01.2015 మధ్యలో (ప్రస్తుతం 31.01.2015 వరకు పొడిగించబడింది) కనుక వారు 18 సంవత్సరాల వయస్సును చేరుకుంటే జీవిత భీమా ప్రయోజనానికి వారికి అర్హత లభిస్తుంది.**

5. పి.ఎం.జె.డి.వై. ప్రకారం జీవితా భీమాకు ప్రాథమిక అర్హత షరతులలో కింది సవరణలు ఆమోదించబడ్డాయి :-

i) <u>వాస్తవ:–</u> 15.08.2014 నుండి 26.01.2015 మధ్యలో లేదా భారతదేశ ప్రభుత్వం పొడిగించిన ఏదైనా వ్యవధిలో అదనంగా రూపే కార్డ్‌తో, మొదటిసారి బ్యాంక్ ఖాతాను తెరుస్తున్న వ్యక్తి.

**<u>అర్హతలకు సంబంధించి పునరుద్ధరించబడిన షరతు:</u> - 15.08.2014 నుండి 31.01.2015 మధ్యలో లేదా భారత ప్రభుత్వం కనుక గడువు పొడిగించి ఉంటే ఆ వ్యవధిలో, బ్యాంక్ ఖాతాను ఉపయోగిస్తున్న వ్యక్తి రూపే కార్డ్‌ని కలిగి ఉండాలి.**

ii) <u>వాస్తవ:–</u> సాధారణంగా వ్యక్తి కుటుంబ పెద్ద అయి ఉండాలి లేదా కుటుంబంలో సంపాదిస్తున్న సభ్యులు అయి ఉండాలి మరియు వయస్సు 18 నుండి 59 మధ్య ఉండాలి (అంటే, ఆ వ్యక్తికి కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి మరియు 60 సంవత్సరాలను చేరుకుని ఉండకూడదు). కుటుంబ సభ్యులలో పెద్ద వయస్సు కనుక 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ అయితే, కుటుంబంలో సంపాదిస్తున్న రెండవ వ్యక్తి కనుక ఎగువ పేర్కొన్న వయస్సు పరిధులలో ఉండి, అర్హతలకు సరిపోయేలా ఉంటే, వారికి భీమా అందించబడుతుంది.

**<u>అర్హతలకు సంబంధించి పునరుద్ధరించబడిన షరతు:–</u> వ్యక్తి కుటుంబ సభ్యుడు అయి ఉండాలి మరియు వయస్సు 18 నుండి 59 మధ్య ఉండాలి (అంటే, ఆ వ్యక్తికి కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి మరియు 60 సంవత్సరాలను చేరుకుని ఉండకూడదు) మరియు బ్యాంక్ ఖాతా, మొ. అర్హతకు సంబంధించిన అన్ని ఇతర షరతులకు తగ్గట్లు ఉండాలి.**

iii) <u>వాస్తవ:–</u> ఆ వ్యక్తి వద్ద తప్పనిసరిగా బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన రూపే కార్డ్ మరియు బయో-మెట్రిక్ కార్డ్ ఉండాలి లేదా ఇప్పటికే కార్డ్‌ను కలిగి ఉంటే లింక్ చేయగల ప్రక్రియ జరుగుతూ ఉండాలి.

**అర్హతలకు సంబంధించి పునరుద్ధరించబడిన షరతు:– ఆ వ్యక్తి వద్ద తప్పనిసరిగా బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన రూపే కార్డ్ మరియు బయో-మెట్రిక్ కార్డ్ ఉండాలి లేదా ఇప్పటికే కార్డ్‌ను కలిగి ఉంటే లింక్ చేయగల ప్రక్రియ జరుగుతూ ఉండాలి. అయితే, ఈ కారణం చేత మాత్రం ఏ క్లెయిమ్‌లు తిరస్కరించబడవు.**

iv) <u>వాస్తవ:–</u> కుటుంబంలోని ఒక వ్యక్తికి మాత్రమే భీమా స్కీమ్ లభిస్తుంది మరియు ఆ వ్యక్తి వద్ద బహుళ కార్డ్‌లు/ఖాతాలు ఉంటే, ఒక కార్డ్‌కు మాత్రమే ఈ ప్రయోజనం లభిస్తుంది, అంటే, కుటుంబంలో అర్హత షరతులకు తగ్గట్లు ఉన్న ఒక వ్యక్తికి మాత్రమే ఒక కార్డ్‌కు రూ.30,000/- భీమా లభిస్తుంది.

**అర్హతలకు సంబంధించి పునరుద్ధరించబడిన షరతు:- ఆ వ్యక్తి వద్ద బహుళ కార్డ్‌లు/ఖాతాలు ఉంటే, ఒక కార్డ్‌కు మాత్రమే ఈ ప్రయోజనం లభిస్తుంది, అంటే, కుటుంబంలో అర్హత షరతులకు తగ్గట్లు ఉన్న ఒక వ్యక్తికి మాత్రమే ఒక కార్డ్‌కు రూ. 30,000/- భీమా లభిస్తుంది.**

**వాస్తవమైన క్లెయిమ్‌ల ప్రక్రియలో ఏ మార్పు ఉండదు, పి.ఎం.జె.డి.వై యొక్క అన్ని క్లెయిమ్‌ల పరిష్కారాల ప్రక్రియలతో పాటు అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు కూడా యథావిధిగా వర్తిస్తాయి.**